ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 09-3-2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ రెండవ దశ బడ్జెట్ సమావేశాలు రేపటి నుంచి ప్రారంభం అవుతాయి.

2. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎల్లుండి నుంచి మారిషస్‌లో రెండు రోజులు పర్యటిస్తారు.

3. ఆయుష్మాన్ భారత్- ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన ప్రయోజనాలను పొందేందుకు కార్మికులు ఇ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని కేంద్ర కార్మిక , ఉపాధి మంత్రిత్వ శాఖ కోరింది.

4. దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈ మధ్యాహ్నం జరిగే ICC ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్‌లో భారత్, న్యూజిలాండ్‌తో తలపడుతుంది.

**MORN. PARLIAMENT-BUDGET SESSION**

పార్లమెంట్ రెండవ దఫా సమావేశాలు రెండవ భాగం రేపటి నుంచి ప్రారంభం అవుతాయి . ఏప్రిల్ 4 వరకు కొనసాగే ఈ దశ సెషన్‌లో 20 సమావేశాలు జరుగుతాయి. సెషన్‌లో, 2025-26 సంవత్సరానికి సంబంధించిన డిమాండ్‌లు , సంబంధిత విభజన బిల్లుపై చర్చ , ఓటింగ్ జరుగుతుంది. అంతేకాకుండా , బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు , కోస్టల్ షిప్పింగ్ బిల్లు , 2024 త్రిభువన్ సహకారి యూనివర్సిటీ బిల్లు , ఇమ్మిగ్రేషన్, 2025 ఫారినర్స్ బిల్లు , రైల్వే (సవరణ) బిల్లుతో సహా పలు బిల్లులపై చర్చించి, ఆమోదిస్తారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల మొదటి భాగం జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరిగిన సంగతి తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు . సెషన్ మొదటి భాగంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను సమర్పించారు.

NSD

**BHATTI:**

రేపటి నుంచి జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లో  తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి నిధులు, ప్రాజెక్టుల కేటాయింపులో జాప్యం గురించి ప్రస్తావిస్తామని ఉప      ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క  తెలిపారు.  హైదరాబాదులోని ప్రజా భవనంలో అఖిలపక్ష ఎంపీల సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ... ఈ సమావేశంలో కేంద్రం సహాయం అవసరమైన ప్రాజెక్టులు, నిధుల గురించి , గత దశాబ్ద కాలంలో కేంద్రం విస్మరించిన ప్రాజెక్టుల గురించి చర్చించినట్లు చెప్పారు .  వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని సమావేశానికి హాజరైన పార్లమెంట్ సభ్యులు అభిప్రాయపడ్డట్లు ఆయన చెప్పారు.    ఈ సమావేశంలో మెట్రో రెండో విడత, ప్రాంతీయ రింగ్ రోడ్, గోదావరి రెండో విడత ప్రాజెక్టుకు అమృత్ నిధులు, మొదలైన 28 అంశాలపై చర్చించారు. తెలంగాణలో 8 మంది ఎంపీలు బిజెపి ప్రతినిధులుగా ఉన్నప్పటికీ , కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టులను మంజూరు చేయడంలో విఫలమైందని     , తెలంగాణ పట్ల చిన్నచూపు చూస్తుందని MIM అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ ఆరోపించారు. బీఆర్ఎస్, బిజెపి ఎంపీలు ఈ సమావేశానికి హాజరు కాలేదు.

PN

**MORN. MEA-PM MAURITIUS**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ   ఎల్లుండి  మంగళవారం నుంచి మారిషస్‌లో రెండు రోజుల పర్యటనకు బయలుదేరి  వెళతా రు. నిన్న సాయంత్రం న్యూఢిల్లీలో మీడియాతో విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ మాట్లాడుతూ   ...  2015 తర్వాత ప్రధాన  మంత్రి  నరేంద్రమోదీ మారిషస్‌కు వెళ్లడం ఇదే తొలిసారి అని అన్నారు.  భారత్, మారిషస్ లు అనేక శతాబ్దాలుగా చారిత్రక, సంస్కృతిక సంబంధాలు  ఉన్నాయని చెప్పారు. ఈ పర్యటన ఇరు దేశాలు తమ భాగస్వామ్యాన్ని సమీక్షించుకోవడానికి ,  మరింత  బలోపేతం చేసుకోవడానికి అవకాశం కల్పిస్తుందని మిస్రీ అన్నారు.  ఈ పర్యటనలో, ప్రధానమంత్రి మోదీ మారిషస్ అధ్యక్షుడు ధరంబీర్ గోఖూల్   తో సమావేశమవుతారు .  ఆ దేశ   ప్రధానమంత్రి డాక్టర్ నవీంచంద్ర రామ్‌గూలం తో చర్చలు జరుపుతారు . సీనియర్ ప్రముఖులు , రాజకీయ నేతలతో  కూడా

సమావేశమవుతారు. మోదీ భారతీయ సంతతికి చెందిన వారితో కూడా సంభాషిస్తారు. భారతదేశ ఆర్థిక స హాయంతో నిర్మించిన సివిల్ సర్వీస్ కాలేజ్ , ఏరియా హెల్త్ సెంటర్ అనే రెండు కీలక ప్రాజెక్టులను మోదీ ప్రారంభిస్తారు. ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు ఈ పర్యటనలో పలు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటారని భావిస్తున్నారు.

**NSD**

**బ్రేక్**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ని ఫాలో అవండి . AIR News Hyderabad YouTube Channel ని సబ్ స్క్రైబ్ చేయండి.

## MORN. LABOUR - PORTAL

ఆయుష్మాన్ భారత్- ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన ప్రయోజనాలకు అధికారిక గుర్తింపు, యాక్సెస్ కోసం కార్మికులు ఇ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ కోరింది. ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం - దేశంలోని 31 వేలకు పైగా ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రుల్లో రెండవ, మూడవ స్థాయి ఆసుపత్రిల్లో చే రడానికి ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 5 లక్షల రూపాయల కవరేజీని అంద జేస్తారు. భారతదేశ గిగ్ ఎకానమీ 2024-25లో కోటి మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తుందని అంచనా వే సినట్లు నీతి ఆయోగ్ పేర్కొంది. 2029-30 నాటికి శ్రామిక శక్తి 2.35 కోట్లకు పెరుగుతుందని అంచనా. ఈ బడ్జెట్ నిబంధనలను వీలైనంతా త్వరగా అమలు చేయడానికి , మంత్రిత్వ శాఖ పథకా న్ని ప్రారంభిస్తుంది.

NSD

## MORN. INDIA - US

భారతదేశం ఇటీవల ముగిసిన , పరస్పర ప్రయోజనకరమైన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల ప్రకారం ఆస్ట్రేలియా, UAE, స్విట్జర్లాండ్, నార్వే వంటి కీలక అభివృద్ధి చెందిన దేశాలకు సగటు సుంకాలను గణనీయంగా తగ్గించింది. ఇతర భాగస్వాములతో పాటు యూరోపియన్

యూనియన్, బ్రిటన్ పై కూడా సుంకాలను తగ్గించే విషయమై చర్చలు జరుగుతున్నాయి. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో, భారత్-అమెరికా లు 2025 చివరి నాటికి పరస్పర ప్రయోజనకరమైన, బహుళ-రంగాల ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం పై మొదటి విడత చర్చలు జరపడానికి అంగీకరించాయి. వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి నేతృత్వంలోని భారత ప్రతినిధి బృందం ఈ వారం వాషింగ్టన్‌ను సందర్శించి , అమెరికా వాణిజ్య కార్యదర్శి , అమెరికా వాణిజ్య ప్రతినిధి బృందాలతో సమావేశమైంది. నరేంద్రమోదీ వాషింగ్టన్ పర్యటన సందర్భంగా ప్రస్తావించిన సుంకాలు, వాణిజ్యానికి సంబంధించిన ఇతర అంశాలపై చర్చలు కొనసాగుతున్నాయని అధికార వర్గాలు తెలిపాయి.

NSD

**ICC CHAMPIONS TROPHY-FINAL**

దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఈ మధ్యాహ్నం జరిగే ICC ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్‌లో భారత్ , న్యూజిలాండ్‌తో తలపడుతుంది. మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు ప్రారంభం అవుతుంది. గ్రూప్ దశలో కివీస్ పై 44 పరుగుల తేడాతో విజయం సాధించిన టీమిండియా టోర్నీలో అజేయంగా నిలిచింది. ఇలా ఉండగా, న్యూజిలాండ్ భారత్ తో తప్ప మిగిలిన అన్ని మ్యాచ్‌లు గెలుచుకుంది.

NSD

**WOMENS PREMIER LEAGUE CRICKET**

మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెట్‌లో భాగంగా గత రాత్రి లక్నో లోని ఎకానా క్రికెట్ స్టేడియంలో యూపీ వారియర్జ్ - రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై 12 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ ఓటమితో డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్‌సీబీ టోర్నీ నుంచి నిష్క్రమించిం ది. మొదట బ్యాటింగ్ చేపట్టిన యుపి వారియర్జ్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 225 పరుగుల భారీ స్కోరు చేసింది. 226 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు 19.3 ఓవర్లలో 213 పరుగులకు ఆలౌటైంది. RCB తరపున, రిచా ఘోష్ 33 బంతుల్లో 69 పరుగులు చేయగా , స్నేహ రాణా కేవలం 6 బంతుల్లో 26 పరుగులు చే సింది.

యూపీ తరఫున సోఫీ ఎక్లెస్టోన్, కెప్టెన్ దీప్తి శర్మ చెరో మూడు వికెట్లు తీశారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా జార్జియా వోల్ ఎంపికయ్యారు. కాగా, ముంబైలోని బ్రబౌర్న్ స్టేడియంలో ఈరోజు జరిగే మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ - గుజరాత్ జెయింట్ తో తలపడుతుంది.

NSD

**AFRICA-HUNGER**

ఆఫ్రికాలో తూర్పు మధ్య ప్రాంతాల్లో దాదాపుగా ఎనిమిది కోట్ల మంది ప్రజలు తీవ్రమైన ఆహారం కొరత ఎదుర్కొంటున్నారని, వారికి అత్యవసర మానవ తా సహాయం అవసరమని యునైటెడ్ నేషన్స్ తెలియజేసింది. ఆఫ్రికాలో అంతర్ ప్రభుత్వ అభివృద్ధి సంస్థలో 8 సభ్య దేశాల్లోకి 7 దేశాల్లో దాదాపు 5:3 కోట్ల మంది ఆకలి సమస్య ఎదుర్కొంటున్నారని యునైటెడ్ నేషన్స్ ఆహార సంస్థ వెల్లడించింది.

NSD

**ఎండ్ ...**

ఆకాశవాణి వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**VISHNU MP-I 09.03.2025**

**MORN. PARLIAMENT-BUDGET SESSION**

The second part of Budget session of Parliament will begin tomorrow. The second phase of the session which willl continue till 4th April will have 20 sittings. During the session, discussion and voting on Demands for Grants for the year 2025-26 and related Appropriation Bill will take place. Besides, several legislations including the Banking Laws (Amendment) Bill, the Coastal Shipping Bill, 2024 the Tribhuvan Sahkari University Bill, the Immigration and Foreigners Bill, 2025 and the Railways (Amendment) Bill will be taken up for discussion and passage. The first part of the Budget Session of Parliament was held from 31st January to 13th February. President Droupadi Murmu had addressed both Houses of Parliament and Finance Minister Nirmala Sitharaman had presented the Union Budget during the first part of the session. The Lok Sabha had recorded 112 per

cent productivity during the first part.
**<><><> CB/ANUPAM/0459 HRS**

**VISHNU MP-I 09.03.2025**
**MORN. MEA-PM MAURITIUS**

Prime Minister Narendra Modi will embark on a two-day state visit to Mauritius starting Tuesday. Briefing the media in New Delhi last evening, Foreign Secretary Vikram Misri said that this will be Prime Minister Modi's first visit to Mauritius since 2015. He emphasized that India's relations with Mauritius are rooted in a shared history, culture, and strong people-to-people ties that date back several centuries. Mr. Misri described Mauritius as one of India's key partners in the Indian Ocean and a close maritime neighbor. He also recalled that it was in Mauritius in 2015, the Prime Minister had articulated vision SAGAR, Security and Growth for All in the Region, which underscored India's commitment to the Indian Ocean Region. The Foreign Secretary highlighted India's strong development partnership with Mauritius, noting that bilateral ties have deepened significantly over the past decade. He added that the visit will provide an opportunity for both nations to review and strengthen their partnership.

One of the key highlights of the visit is Prime Minister Modi's invitation as the Chief Guest at Mauritius' National Day celebrations. A contingent of the Indian Defence Forces, a ship from the Indian Navy, and the Akash Ganga skydiving team from the Indian Air Force will also participate in the event. The Prime Minister is scheduled to arrive in Port Louis early Tuesday morning, where he will receive a ceremonial welcome. Mr. Misri added that the Prime Minister will visit the Sir Seewoosagur Ramgoolam Botanical Garden to pay homage to Seewoosagur Ramgoolam, the former Prime Minister and founding father of Mauritius, as well as Sir Anerood Jugnauth, former President and Prime Minister of Mauritius.

During the visit, Prime Minister Modi will call on Mauritius' President Dharambeer Gokhool, hold discussions with Prime Minister Dr. Navinchandra Ramgoolam, and meet senior dignitaries and political leaders. The Foreign Secretary said thet Mr. Modi will also engage with members of the Indian-origin community and inaugurate two key projects-the Civil Service College and the Area Health Centre, both built with India's grant assistance. Additionally, a number of Memorandums of Understanding (MoUs) will be exchanged during the visit to further strengthen bilateral cooperation.

**<><><> CB/ANUPAM/0547 HRS**

**MORN. LABOUR - PORTAL**

The Ministry of Labour and Employment has urged platform workers to register themselves on the e-Shram portal for formal recognition and access to the benefits of the Ayushman Bharat- Pradhan Mantri Jan Arogya Yojana (AB-PMJAY). The AB-PMJAY health scheme provides coverage of 5 lakh rupees per family per year for secondary and tertiary care hospitalization across more than 31 thousand public and private empaneled hospitals in the country. Recognizing the contributions of gig and platform workers to the nation's economy, the Union Budget 2025-26 includes provisions for the registration of online platform workers on the e-Shram portal, issuance of identity cards, and healthcare coverage. The Ministry highlighted that the gig and platform economy is expanding, creating new job opportunities in sectors such as ridesharing, delivery, logistics, and professional services. According to NITI Aayog, India's gig economy is projected to employ over one crore workers in 2024-25, with the workforce expected to grow to 2.35 crore by 2029-30. To ensure the early implementation of these budget provisions, the Ministry will soon launch the scheme.

**<><><>CB/ANAND/0416 HRS**

**VISHNU MP-I 09.03.2025**

**MORN. INDIA - US**

India has significantly reduced its average applied tariffs for key developed countries such as Australia, the UAE, Switzerland, and Norway under recently concluded, mutually beneficial Bilateral Trade Agreements. Sources indicate that similar negotiations are currently underway with the European Union and the United Kingdom, among other partners. They added that the ongoing discussions with the United States should be viewed in this context. In February this year, India and the US agreed to negotiate the first tranche of a mutually beneficial, multi-sector Bilateral Trade Agreement by the fall of 2025. Prime Minister Narendra Modi and US President Donald Trump agreed to designate senior representatives to advance the negotiations. Accordingly, an Indian delegation led by the Commerce and Industry Minister visited Washington this week and met with the US Commerce Secretary, the US Trade Representative, and their teams. Sources further said that discussions on tariffs and other aspects of trade, highlighted during Prime Minister Modi's visit to Washington, are ongoing. They emphasized that both countries have their respective

interests and sensitivities, which are legitimate matters for discussion. Given that negotiations have just begun, sources noted that it would be premature to discuss details at this stage. Each dimension of the agreement will be shaped by the interests of both sides.

**<><><> CB/Suparna/Anand/0411 HRS**

**VISHNU MP-II 09.03.2025**

**ICC CHAMPIONS TROPHY-FINAL**

In cricket, India is set to face New Zealand in the ICC Champions Trophy 2025 final at the Dubai International Cricket Stadium this afternoon. The highly anticipated title clash is scheduled to begin at 2:30 PM IST. Team India remains unbeaten in the tournament, having secured a 44-run victory over the Kiwis in the group stage. Meanwhile, New Zealand won all their remaining matches, setting the stage for an exciting showdown. Speaking at a pre-match press conference, Indian vice-captain Shubman Gill highlighted that India's T20 World Cup victory last year has eased some of the pressure on the squad as they prepare for another major final. Paul Reiffel and Richard Illingworth, both from the Emirates ICC Elite Panel of Umpires, will officiate today’s final. Both umpires were involved in the semi-finals, with Illingworth standing in India’s victory over Australia and Reiffel officiating New Zealand’s win against South Africa.

**<><><> CHIRAG/NET/CB/0523 HRS**

**VISHNU MP-II 09.03.2025**

**WOMENS PREMIER LEAGUE CRICKET**

In the Women’s Premier League (WPL) Cricket, UP Warriorz defeated Royal Challengers Bengaluru (RCB) by 12 runs at the Ekana Cricket Stadium in Lucknow last night. With this loss, defending champions RCB became the second team to be eliminated from the tournament. RCB currently sits at the bottom of the points table with 4 points from 7 matches, while UP Warriorz, already out of playoff contention, concluded their campaign with 6 points. This result also secured playoff berths for Gujarat Giants and Mumbai Indians, who will join Delhi Capitals in the knockout stage. Earlier, after being put in to bat, UP Warriorz posted a formidable total of 225 for five in the allotted 20 overs. For the home side, Georgia Voll top scored with an unbeaten 99 off 56 balls, while Kiran Navgire provided a quickfire 46 off just 16 deliveries. Chasing a target of 226 runs, Royal Challengers Bengaluru were bowled out for 213 in 19.3 overs. For RCB, Richa Ghosh top-scored with 69 runs off 33 balls, while

Sneh Rana played a quick cameo, scoring 26 runs off just 6 balls. However, their efforts were not enough to take the visiting side over the line. For UP, Sophie Ecclestone and skipper Deepti Sharma took three wickets each. Georgia Voll was adjudged the Player of the Match. In the next match, Mumbai Indians will face Gujarat Giants at the Brabourne Stadium in Mumbai tomorrow.

**<><><> NET/CB/0443 HRS**

**KGS EP-II 08-03-2025**

**AFRICA-HUNGER**

Approximately 82.1 million people in East and Central Africa are currently facing food insecurity and urgently require humanitarian aid. According to the Food and Agriculture Organization of the United Nations (FAO), over 53.1 million of those affected reside in seven of the eight IGAD member states: Djibouti, Ethiopia, Kenya, Somalia, South Sudan, Sudan, and Uganda. Som,e other countries experiencing significant food insecurity include Tanzania, the Central African Republic, the Democratic Republic of the Congo (DRC), and Burundi. The surge in food insecurity has been attributed to climate shocks and escalating conflicts in the region. Agencies have warned that the situation could deteriorate further in the coming months, with the ongoing La Niña phenomenon expected to continue before potentially transitioning to El Niño by May 2025.

<><><> **IANS/GK/1741 HRS**